

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం,11 ఫిబ్రవరి 2026

8 పేజీలు


## ఈసారి బడ్జెట్ ఎటువైపు ?

- నేటి నుంచి అసెంబ్లి సమావేశలు
- గత కేటాయింపులు ఈసారి ఘనమేనా ?- ప్రాజెక్టుల పైనే అందరి దృష్టి
- బడ్జెట్‌లో పాలు పంచుకోవడానికి ఎమ్మెల్యేలు కసరత్తు



**ఏలూరు,సూర్యప్రతినిధి :** నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమావుతాయి.తొలుత గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమై 14 బడ్జెట్ సభలో ప్రవేశ పెడతారు. ఈసారి సమావేశాల్లో ఏలూరు,పశ్చిమ గోదావరి జిల్లాలకు వ్యవసాయం,ఇరిగేషన్, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తారని రైతులు వివిధ వర్గాలు ఆశలు పెంచుకొన్నాయి.వివిధ నియోజకవర్గాలల్లో కొన్ని సమస్యలు గట్టేక్కడం ఖాయమని ఎమ్మెల్యేలు ఇప్పటికే ఆశతో ఉన్నారు. ప్రత్యేకించి వ్యవసాయ ఆధారిత జిల్లాలు కావడంతో ఆమేరకు కూటమి ప్రభుత్వం వరాలు ప్రకటించడం పైనా భారీ ప్రచారం జరుగుతుంది.

**గతం కంటే భిన్నంగా బడ్జెట్?** వాస్తవానికి గత వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగానే చేశారు. ప్రత్యేకించి గత ఏడాది ప్రాజెక్టులకు బడ్జెట్‌లో భారీగానే కేటాయింపులు చేశారు.మెట్ట ప్రాంత ప్రజలు చాన్నాళ్ళుగా ఎదురు చూస్తున్న చింతలపూడి ఎత్తిపోతలకి జగన్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగినా పనులు దగ్గరకు వచ్చేసరికి పూర్తిగా మడతేసారు. కూటమి వచ్చిన తరువాత కూడా మళ్ళీ సీన్ రిపీట్ అయ్యింది. గత బడ్జెట్‌లో చింతలపూడి ఎత్తిపోతలకు దాదాపు 222కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటి దాక ఎత్తిపోతల పనులు మాత్రం ముందుకు

- తరువాయి 2లో..

### సీఎం చంద్రబాబు,మంత్రులతో

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భేటీ





**న్యూఢిల్లీ/భీమవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణం,ఆర్థికాభివృద్ధి,పారిశ్రామిక ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించింది.ఈ భేటీలలో కేంద్ర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో కేంద్రఆర్థిక మంత్రినిర్మల సీతారామన్ తో భేటీ అయ్యి రాష్ట్రఆర్థిక స్థితిగతులు, పునర్నిర్మాణానికి అవసరమైన నిధులపై కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలసీతారామన్‌తో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రుల బృందం చర్చించింది.రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, వెనుకబడిన ప్రాంతాలకు ఆర్థిక ప్రోత్సాహ కాలు,పారిశ్రామిక వృద్ధికి అవసరమైన కేంద్ర సహాయ సహకారాలపై ఈ సమావేశంలో సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా అగ్రగామిగా నిలిపేదిశగా అడుగులు వేస్తున్నామని నేతలుపేర్కొన్నారు. అనంతరం కేంద్ర హౌసింగ్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్‌ఖట్టర్‌తో జరిగినభేటీలో రాష్ట్రంలోని నగరాలఅభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.

- తరువాయి 2లో..

## అభివృద్దే ప్రధాన అజెండాగా కృషి

- అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**నియోజకవర్గంను అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు అభివృద్ధియే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నాననిరాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో రూ.కోట్లతో జరుగుతున్న 27 వార్డులో క్రిస్టియన్ బరియల్

- తరువాయి 2లో..

### అభివృద్ధి - సంక్షేమంలో

## మొదటి స్థానంలో ఏలూరు జిల్లా

- నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దాం - అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఏలూరు దగ్గరలో కోకో సిటీ ఏర్పాటుకు తొలి అడుగులు
- వివిధ శాఖలు అధికారులతో సమీక్షలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై వివిధ శాఖలు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశాన్ని నిర్వహించారు.జిల్లాకలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐపియస్ జయాశర్మ, జిల్లారెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. శాఖలు వారీగా ప్రగతిని సుదీర్ఘంగా సమీక్షించారు.ఇప్పటివరకు నిధులు ఎన్ని ఖర్చు చేశారు,ఇంకా మిగిలి ఉన్న

- తరువాయి 2లో..

### జడ్పి ఉన్నత పాఠశాలల

## బలోపేతానికి సహకరంచాలి

- మంత్రి లోకేష్‌కు జడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ వినతి



**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల బలోపేతం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మంగళవారం అమరావతిలో రాష్ట్ర విద్య, ఐటీ ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌నివారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నాన్-టీచింగ్ సిబ్బంది కొరత కారణంగా ఎదురవుతున్న

- తరువాయి 2లో..

## 60 కిలోల జంతు కళేబరాల నుండి తీసిన ఫ్యాట్ ఆయిల్ సీజ్

**నూజివీడు,మేజర్‌న్యూస్:** అజరయ్య పేటలో పశువులను వధించి పశుమాంసం విక్రయదారుడు ఐన మస్తాన్ ఇంటి ఆవరణలో పోలీసులు దాడి చేసి సుమారు 60 కేజీల బరువు గలిగిన జంతు పదార్థాల నుండి తీయబడిన ఫ్యాట్ ఆయిల్‌ను స్వాధీనపరచుకున్నట్లు సమాచారం. దర్యాప్తు చేస్తున్న నూజివీడు టౌన్ పోలీసులు.





# ఈసారి బడ్జెట్ ఎటువైపు ?

మొదటిపేజీ తరువాయి

సాగానే లేదు. అసలు ఈ ఎత్తిపోతల ఎప్పటిలోపు పూర్తి చేస్తామో ప్రభుత్వం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఎత్తిపోతల ప్రతిపాదన2015లో రెట్టింపు అయ్యి2వేల 350కోట్లనుంచి 4వేల499 కోట్లకు పెరిగింది.అలాగే వ్యవసాయం విస్తీర్ణం కూడా రెట్టింపుగా చూపారు. అయితే ఈసారి బడ్జెట్‌లో చింతలపూడి ఎత్తిపోతల కు ఎలాంటి లక్ష్యాలు ప్రకటిస్తారో చూడాలి. అలాగే పోలవరం ప్రాజెక్టు కు సుమారు 6వేల 705 కోట్లు బడ్జెట్‌లో చూపారు. అలాగే పనులను వేగవంతం చేశారు..ఈవార్షిక బడ్జెట్‌లో ఇప్పటికే కేంద్రం 3వేల 500 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవంతుగా ప్రతి బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేయడం రివాజు.ఇంకోముఖ్యమైన ఎత్తిపోతల తాడిపూడి. దీనికోసంగతబడ్జెట్‌లో కేవలం14కోట్లు కేటాయించా రు..మూడుదశాబ్దాల క్రితంఆరంభమైనఈ ఎత్తిపోతల కింద ఈనాటి వరకు పిల్ల కాలువలు తవ్వలేదు. **కాలువల ఆధునీకరణ మాటేంటి ?–** ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో ఒకప్పుడు కాలువల ఆధుని ఆధునీకీకరణకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించే వారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో కాలువల ఆధునీకరణకు 3,400 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించారు. ఆ తర్వాత రాను రాను కాలువల మరమ్మతులు కు నిధులు కేటాయింపు నామ మాత్రమేగా మిగిలింది.గత బడ్జెట్‌లో కాలువ పనులకు కేవలం11కోట్లు కేటాయించి చేతులు దులుపు కున్నారు.అయితే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ఒక్కరే ఉండి నియోజకవర్గం లో కాలువ మరమ్మత్తు లో రికార్డ్ సృష్టించారు. అలాగే నర్సాపురం లో ఆక్వా యూనివర్సిటీ కి బడ్జెట్ కేటాయించిన పనులు ఉపందుకోలేదు. అలాగే కొల్లేరు ప్రజలు కూడా కూటమి ప్రభుత్వం తమకు ఈ సమావేశాల్లో న్యాయం చేస్తారనే గంపెడు ఆశతో ఉన్నారు.మొత్తం మీద ఈసారి బడ్జెట్ సమావేశల లోమన ప్రాంతానికి కేటాయింపులు ఎలా ఉంటాయో చూడాలి.

## సీఎం చంద్రబాబు,మంత్రులతో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భేటీ

మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా అమరావతి రాజధాని నిర్మాణ ప్రాజెక్టుల వేగవంతం, స్మార్ట్‌సిటీ పనులు,పట్టణ ప్రాంతాల్లో పేదలందరికీ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి అందాల్సిన పూర్తి సహకారంపై చర్చలు జరిగాయి. కేంద్ర భారీపరిశ్రమలు,ఉక్కుశాఖమంత్రి హెచ్.డి.కుమార స్వామితో భేటీ అయ్యి రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పనపై చర్చించింది.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, పారిశ్రామిక రంగానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని కేంద్రమంత్రి కుమార స్వామి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో, కేంద్ర మంత్రుల సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగారాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలో నడిపించేందుకు మేమంతా కట్టుబడి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.

## ఆశ్రం నుండి అర్ధరాత్రి బ్యాంక్ అధికారిణిని కొత్త బస్టాండ్‌కు చేర్చిన పోలీసులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అర్ధ రాత్రి మహిళల రక్షణ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన డ్రాప్ ఎట్ హోమ్’ సేవలు ద్వారా మహిళలకు ఏలూరు పోలీసుల భరోసా కల్పించారు.అర్ధరాత్రి వేళ ఒంటరిగా చిక్కుకుపోయిన ఒక మహిళా బ్యాంక్ అధికారిణి సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చి, పోలీసులు తమ మానవీయతను చాటుకున్నారు. సోమావారం తెల్లవారు జామున సుమారు 1:45 గంటలకు ఏలూరు లోని ఆశ్రం ఆసుపత్రి సెంటర్ వద్ద ఒక యువతి ఒంటరిగా బస్సు కోసం వేచి ఉంటూ భయాందోళనల మధ్య పోలీసులకు ఫోన్ చేశారు. కొయ్యలగూడెం గ్రామీణ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న 30 సంవత్సరాల గండేటి శిల్ప అనే యువతి రాత్రి సమయంలో రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతూ తన భద్రత నిమిత్తం పోలీసుల సహాయాన్ని కోరారు. సమాచారం అందిన వెంటనే ఏలూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ నుండి సమాచారాన్ని అందుకున్న పిసి–2624 రూరల్,ఉమెన్ సేఫ్టీ టీమ్ సభ్యులు దబ్బూ పిసి –475, హెచ్‌జి –89 క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకున్నారు.డ్రాప్ ఎట్ హోమ్ టీమ్ ఆమెకు ధైర్యం చెప్పి,వారి అభ్యర్థన మేరకు ఏలూరు కొత్త బస్టాండ్‌కు సురక్షితంగా చేర్చారు.ఆమె తన ఊరికి వెళ్లే బస్సు ఎక్కే వరకు రక్షణ కల్పించాలని, కోరడంతో పోలీసులు అక్కడే ఉండి ఆమెను ఆర్టీసీ పోలీసులకు అప్పగించి, ప్రయాణం సురక్షితంగా సాగేలా చర్యలు తీసుకున్నారు.అర్ధ రాత్రి సమయాల్లో రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడే మహిళలు,ఒంటరిగా ఉన్నామని ఆందోళన చెందకుండా ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8332959174 సంప్రదించాలని పోలీసు అధికారులు కోరారు.

## 23 మంది గర్భిణీలకు పరీక్షలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పిఎంఎస్ ఎంఎ ప్రోగ్రాం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ వైద్యాధికారి డా’ జె.జగన్మోహన్ 23 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ 23మందిలో నలుగురు హైరిస్క్ కేసులుగా గుర్తించడం జరిగినట్లు తెలిపారు.ఈ 23 మందికి పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి మందులిచ్చి పలు సూచనలు సూచించారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధ డిపో నిర్మాణం కోసం బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజల వ్యతిరేకిస్తున్న కొయ్యలగూడెం మండలం బోడిగూడెం, బర్రింత్ నగర్‌లో నావిక ఆయుధ డిపో నిర్మాణం,బలవంతపు భూసేకరణ ను వెంటనే నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జీలిమిలి మండలం వంకావారి గుడిలో నావికా ఆయుధ డిపో పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నించిందని, స్థానిక ప్రజలు సాగించిన పోరాటంతో అక్కడి నుండి కొయిలగూడెం మండలం బోడిగూడెం కేంద్రంగా మంగపతి దేవి పేట, బర్రిత్ నగర్, రేగులకుంట, ఊటల గూడెం, త్రినాథపురం పరిధిలో పెట్టాలని చూస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ నావిక ఆయుధ డిపో నిర్మాణాన్ని వ్యతిరేకించడంతో తమ భూమిని ఇచ్చేది లేదని తేజ్ చెబుతున్నా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఆయుధ డిపో నిర్మాణానికి ప్రభుత్వం కొనుక్కోవడం నిరంకుసానికి నిదర్శనం అన్నారు. ఆయుధ డిపోకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలపడంతో పాటు వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.తొలిత 2023 లోనే నాటి ప్రభుత్వం జీలిమిల్లి మండలం అంకావారిగూడెంలో ఐదు డిపో నిర్మించాలని రెండుసార్లు పీసా కమిటీ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిపినప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకం చారని తెలిపారు. నాడు ప్రజల పక్షాన ఉంటామని కూటమి అధికార పార్టీ నేతలు చెప్పికూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చారని విమర్శించారు. ప్రజాభిప్రాయం లేకుండా ఆయుధ డిపో నిర్మాణ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని,భూ సేకరణ నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## అభివృద్ధి – సంక్షేమంలో మొదటి స్థానంలో ఏలూరు జిల్లా

మొదటిపేజీ తరువాయి

నిధులు ఖర్చు చెయ్యుటకు ప్లానాఫ్ యాక్షన్ రూపొందించింది అందుకు అనుగుణంగా పనులు ఫిబ్రవరి నెల చివరి నాటికి పూర్తి చెయ్యుటకు చర్యలు తీసుకోవాలనిసంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరుకె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చెయ్యుటకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించింది పకడ్బందీగా అమలు చెయ్యాలని సూచించారు. ఏలూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దామని అన్నారు. ఏలూరు దగ్గరలో కోకో సీటీ ఏర్పాటుకు తొలి అడుగులు వెయ్యాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూసేకరణకు, తదితర అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లు సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యాలయంలో టపాలు నుండి ఇ– ఫైలింగుకు ప్రతి శాఖ రావాలని, ప్రతిరోజు కనీసం పది ఫైల్స్ ను వెరిఫై చేసి స్కాన్ చేసి అప్లోడ్ చెయ్యాలని అధికారులకు ఆదేశించామన్నారు. అర్హులైన లబ్దిదారులు అందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విభాగాలు మధ్య సమన్వయం పెంచుతూ, నిర్ణీత గడువుల్లో లక్ష్యాలను సాధించాలని పనుల్లో నాణ్యతతోపాటు పారదర్శకత పాటించాలని ఆదేశించామని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ శాఖ 8వ స్థానంలో ఉందని, 5వ స్థానంలోకి వచ్చేలా కృషిచేసి, బెల్ట్ షాపులు లేకుండా,యంఆర్పీ రేట్లకే అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,వివిధ శాఖలజిల్లా అధికారులు, సూపరెంట్లు పాల్గొన్నారు.

## జడ్‌పి ఉన్నత పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో మొత్తం 369 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా, వాటిలో కేవలం 196 పాఠశాలల్లో మాత్రమే నాన్–టీచింగ్ సిబ్బంది పోస్టులు మంజూరై ఉన్నాయని, 1999 తర్వాత అప్‌గ్రేడ్ అయిన 173 పాఠశాలల్లో జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు లేవని వివరించారు.నాన్–టీచింగ్ సిబ్బంది లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జీత బిల్లులు,రికార్డుల నిర్వహణ, విద్యార్థుల ధృవపత్రా లు, స్కాలర్‌షిప్ పనులువంటి పరిపాలనా విధులు నిర్వహించాల్సి వస్తోందని, దీనివల్ల బోధనపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారని తెలిపారు. ఇది విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతూ కొంతమంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్యార్థుల సంఖ్య 700 నుంచి 900 వరకు ఉన్న కొన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరిపాలనా భారం అధికంగా ఉండటంతో సీనియర్ అసిస్టెంట్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులఅవసరంఉందని చైర్‌పర్సన్ వివరించారు.ఈ నేపథ్యంలో, 1999 తర్వాత అప్‌గ్రేడ్ అయిన 173 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 173 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు,విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలకు 12 సీనియర్ అసిస్టెంట్ పోస్టులు, 4 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు,మొత్తం 189 నాన్–టీచింగ్ పోస్టుల మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రికి సమర్పించారు.నారా లోకేష్ సమస్యలను సానుకూలంగా విన్నారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చైర్‌పర్సన్ తెలిపారు.

# అభివృద్దే ప్రధాన అజెండాగా కృషి

మొదటిపేజీ తరువాయి

గ్రౌండ్,పాలకొల్లు ప్రభు త్వాసుపత్రిలో సుందరీకరణ, కొత్తకులాయి చెరువు వద్దపటిష్టత,సుందరీకరణ, ఫుట్‌పాత్, బ్రాడీపేటలో తూర్పు కాపుల కళ్యాణమండపం,డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనులను ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలాసంబంధితశాఖ అధికారులు ,ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు.మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులుజరిగాయని,వైసిపిఐదేళ్లలో రూపాయి పని జరగకపోగా జరిగిన పనుల్లోనూ విధ్వంసానికి గురి చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తిగా ఉన్నపనులను పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఏలూరు డెవలప్మెంట్ అథారిటీ నుంచి ఐదు కోట్లు నిధులు మంజూరు కాగా క్రిస్టియన్ బరేల్ గ్రౌండ్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సుందరీకరణ పనులు,కొత్త కులాయి చెరువు వద్ద అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు తీసుకురాడమే కాకుండా ఆపనులువేగవంతంగా జరిగేలా వారం వారం పరిశీలించడంతో పాటు సమీక్ష చేస్తున్నట్లు చెప్పారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి,ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్,కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు,ఉన్నమట్ల కబర్డి, బోనం చినబాబు,తులా రామలింగేశ్వర రావు, వల్లభు శ్రీనివాస్, ముప్పిరి సత్యనారాయణ,పొట్లూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, బీరా వెంకటరమణ, సిడగం సురేంద్ర, విన్నకోట గోపి, కోలాటి పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెదవేగి సొసైటీలో అవకతవకలపై డీసీవో విచారణ



**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి ప్రాదమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై జిల్లా సహకారశాఖాదికారి (డీసీవో) అరిమిల్లి శ్రీనివాస్ మంగళవారం విచారణ నిర్వహించారు. అవకతవకలు జరిగాయని గుంటూరున్యాయవాది బాబుగణేష్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు జీసీవో శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే..సొసైటీ సభ్యుడుతిప్పభట్ల శ్రీరామచంద్ర మూర్తి(పెద్దరాముడు) పొలం మీద పంటరుణం తీసుకున్నాడు. ప్రతి సంవత్సరం ఆ రుణానికి సంబందిం చి వడ్డీ చెల్లిస్తుండడంతో రుణం ఎప్పటికప్పుడు రెన్యువల్ అపతూ వచ్చింది. కొంతకాలం కిందట పెద్దరాముడు మృతి చెందాడు. కానీ అతని పేరుమీద ఉన్న రుణం మాత్రం రెన్యువల్ అయ్యింది. దీనిపై న్యాయవాది బాబు గణేష్ చనిపోయిన వ్యక్తి పేరుమీద రుణం చెల్లించారంటూ అదికారులకు ఫిర్యాదు చేశారు.

దీనిపై అప్పట్లోనే సహకార శాఖాధికారులు విచారణ నిర్వహించారు. అయితే మృతిచెందిన సొసైటీ సభ్యుని కుమారుడు వచ్చి రుణం రెన్యువల్ చేయించదని అభ్యర్థించడంతో నిబందనలను పట్టించుకోకుండా రైతువారి విధానంలో ఆ రుణానికి సం" పొందించిన వడ్డీ సొమ్ము కట్టించుకుని, రుణం రెన్యూవల్ చేశారు. కాగా ఆరుణం తీసుకున్న వ్యక్తి, రుణం మంజూరు చేసిన అప్పటి సొసైటీ కార్యదర్శి సమీప దగ్గర బందువులు కావడం. వారి ఇంటికి సంబందించిన స్థలం సరిహద్దు వివాదం ఏర్పడింది. అప్పటికే చనిపోయిన తన " తండ్రి పేరుమీద రుణం రెన్యువల్ చేసి ఉండడంతో దాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న ఆ కుమారుడు అప్పటి సొసైటీ కార్యదర్శి తి స్పాభట శ్రీరామచంద్రమూర్తి చిన్నరాముడు)పై సొసైటీలో అక్రమాలు అంటూ అదికారులకు ఫిర్యాదు చేశాడు.

దీనిపై చేసిన అప్పటి విచారణంలో అసలు విషయం తెలిసిన అధికారులు మానవత్వంతో చేసిన పనిగా ఫిర్యాదును చేక్కన పెట్టేశారు. ఇప్పుడు మరోసారి ఇది విషయంపై ఫిర్యాదు రావడంతో డీసీవో తిరిగి విచారణ చేపట్టారు. ఈ విచారణలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు కెనరసింహమూర్తి. వెం ఐటేశ్వరరావు, సీనియర్ ఇనస్పెక్టర్ దిప్రభాకర్లు పాల్గొన్నారు. సొసైటీ చైర్పర్సన్ తాతా సత్యనారారుణ ప్రస్తుత కార్యదర్శి ఎ ప్రసాద్ , పూర్వపు కార్యదర్శి తిప్పాబట్ల శ్రీరామచంద్రమూర్తి, పాల్గొన్నారు.

# వాహనాలకు మిరుమిట్లుగొలిపే లైట్లు ఉపయోగించొద్దు



**– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె ఎస్ ఎన్ ప్రసాద్**

**ఉండి,మేజర్ న్యూస్:** వాహనాలకు మిరుమిట్లు గొలిపే లైట్లు ఉపయోగించడం అత్యంత ప్రమాదకరంగా మారాయని దీనివల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని భీమవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె ఎస్ ఎన్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఉండి భీమవరం రహదారిలోని కోట్ల ఫంక్షన్ హాల్ వద్ద వాహన చోదకులకు డేజలింగ్ లైట్స్ (మిరుమిట్లు గొలిపే లైట్లు) వాడకం వలన కలిగే నష్టాలు ప్రమాదాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కే ఎస్ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ మోటార్ సైకిళ్లు, కార్లకు భారీ వాహనాలకు కంపెనీ తయారీ సమయంలో ఇచ్చినటువంటి లైట్లను మాత్రమే వాడాలని అలాకాకుండా అధికంగా వెలుగునిస్తూ ప్రకాశించే డేజలింగ్ లైట్లు ఎవరైనా వాడినట్లయితే తొలుత వాటిని తొలగించడం జరుగుతుందని అన్నారు వీటివలన ఎదురుగా వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఒక్కో సమయంలో భారీ యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉంటుందని దీని వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు అంతేకాకుండా ఎదుటి వ్యక్తిపై ఈ కాంతి పడటంతో కంటి చూపు పోయే అవకాశం ఉంటుందని వివరించారు తొలుత వాహనాల నుంచి లైట్లను తొలగించడం జరుగుతుందని రెండో విడతలో వాహనదారులకు జరిమానా విధించడం జరుగుతుందని మూడోసారి డాజలింగ్ లైట్లతో వాహనదారులు కనపడినట్లయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని వారు వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మారంపూడి రవికుమార్, ఎస్వీ వి సత్యనారాయణ, పి.నరేంద్ర బాబు, ఎ ఎస్ వి తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సురక్షితమైన నీరు



**: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న మంచినీటి సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.
మంగళవారం కొయ్యలగూడెం మండలంలోని రామనుజపురం గ్రామంలో రూ.33 లక్షల వ్యయంతో,వేదాంతపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో,సరిపెల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతోనిర్మించనున్న నూతన మంచినీటి ట్యాంకుల పనులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ,గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా ప్రజల మౌలిక హక్కు అని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అనేక గ్రామాలలో సంవత్సరాల తరబడి నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలుచేపడుతోందనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్,జనసేన మండల ప్రెసిడెంట్ తోట రవి, కొయ్యలగూడెం టిడిపి మండల ప్రెసిడెంట్, మాజీ ఏఎంసీ చైర్మన్ పారెపల్లి రామారావు, కొయ్యలగూడెం పరింపూడి సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్,ఎంపీటీసీ పామిశెట్టి మధు, రాజేష్, చింతల వెంకట రమణ, అడప శ్రీను, గ్యాలం భాస్కరరావు,వామశెట్టి సత్యనారాయణ, అనంత శ్రీను, దాసరి గంగరాజు,టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్,దాసరి వినోద్, జక్కు శ్రీను, రత్నకుమార్, నల్లమోను శ్రీను,మందపాటి వెంకటేశ్వరరావు, నులకని శ్రీను,మన్నిడి సాయిబాబా, చోడి పిండి సుబ్రహ్మణ్యం,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష



**కుక్కునూర్,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని తాసిల్దారు కార్యాలయంలో రాబోయే శివరాత్రిఉత్సవాలగురించి వేలేరు పాడు, కుక్కునూరు రెండు మండలాల మండల స్థాయి అధికారులతో ఆర్డీవో ఆఫీసు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి వెంకట సుబ్బరాయన్ మాట్లాడుతూ రాబోయే శివరాత్రి మహోత్సవాలను కుక్కునూరు మండలంలోని పెదరాయుగూడెం కౌంటన్య ముక్తి కుక్కునూరు దాచారం అలాగే వేలేరుపాడు లోని కోయిదా కట్కూరు మొదలైన శివాలయాల ప్రాంతంలో భక్తులకు కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యంగా మంచినీళ్లు కరెంటు రోడ్లు మరుగుదొడ్లు వాహనాల పార్కింగ్ శానిటేషన్ మొదలైన పనులన్నీ సకాలంలో ఏర్పాటు చేసుకొని భక్తులకు మంచి వాతావరణాన్ని కల్పించాలని వారు అధికారులను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో నాగరాజు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఎస్ ఐ రాజారెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు ఏ ఈ వీరస్వామి వెలరుపాడు ఎంపీడీవో శ్రీహరి పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవిందు వరప్రసాద్ నాగ దుర్గ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో వీధిలైట్లు బహుకరణ



**కుక్కునూర్,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని దామరచర్ల గ్రామానికి ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ ఐదు లక్షల రూపాయల విలువచేసే 230ఎల్ఈడి వీధిలైట్లను బహుకరిం చారు.వాటిని స్థానిక కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగు ఆధ్వర్యంలో దామర చర్లలో పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు స్థానిక సర్పంచ్ గొంది కన్నయ్య పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ స్థానిక నాయకులు సుంచు సత్యనారాయణ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రితో 'దేశం' ఇంఛార్జ్ రామరాజు భేటీ



**అమరావతి/నరసాపురం, మేజర్న్యూస్:** నియోజక వర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధిపై నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి పొత్తూరి రామరాజు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

వ్యవసాయ రంగానికి తగిన మద్దతు అందించాల్సిన అవసరంనరసాపురం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీకి నిధులు కేటాయించే విధంగా రైతుల పుంతరోడ్లు, లింక్ రోడ్లు నిర్మాణాలు, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాల మెరుగుదలపశుసంవర్ధక రంగ అభివృద్ధిపాడి పరిశ్రమల బలోపేతం, అర్బన్ బ్యాంకు కు నూతన కమిటీ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధివంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,నాగిడి రాంబాబు తదితరులు ఉన్నారు.

# ఇకపై ఈ-ఆఫీస్ ద్వారానే ఉత్తర ప్రత్యుత్తరాలు




**- అధికారులు, ఉద్యోగులకు**
**జేసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ఈ–ఆఫీస్ నిర్వహణపై రెవిన్యూ అధికారులకు, ఉద్యోగులకు గూగుల్‌మీట్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో ఇకపై ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. ఈ మేరకు రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, రెవెన్యూ సిబ్బందికి ఈఆఫీస్ నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి ఈ ఆఫీస్ ద్వారా ఫైల్స్ ఏ విధంగా నిర్వహించాలి అనే దానిపై కల్పించిన అవగాహనను ఉద్యోగులు మరోసారి పునఃచరణ చేసుకుని ఇకనుండి ప్రతి ఫైలును ఈఆఫీస్ ద్వారానే సంబంధిత కార్యాలయాలకు పంపేవిధంగా సన్నద్ధతకావాలని ఆదేశించారు. ఈ వారాంతానికి ఫైల్స్ ఈ ఆఫీస్ ద్వారా పంపేందుకు మెళుకువలుతెలుసు కోవాలన్నారు. ఫైళ్లను నిర్ణీతగడువులో పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ మార్గదర్శకాలు కచ్చితంగా అమలు కావాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఈ –ఆఫీస్ ద్వారా వచ్చిన ఫైల్స్ ను పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, రెవిన్యూ డివిజనల్అధికారులుకె.ప్రవీణ్‌కుమార్ రెడ్డి,దాసిరాజు,ఖతీబ్ కౌసర్ భానో,కలెక్టరేట్‌సూపరింటెండెంట్ శేఖర్,డిటి యం.సన్యాసి రావు,జిల్లాలోని తహసిల్దార్లు, డీటీలు, మినిస్ట్రియల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి



**- ఉగాది నాటికి పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు**
**అందజేసేందుకు చర్యలు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ఆయా పట్టణాల్లో చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణం, డంపింగ్ యార్డులు, పబ్లిక్ టాయిలెట్లు, బరియల్ గ్రౌండ్స్, పార్క్స్, రోడ్లు, డ్రైన్లు, తదితర ఇంజనీరింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, రానున్న ఉగాది నాటికి భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో పూర్తయిన ఇళ్లను లబ్దిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ టిడ్కో. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ .అందరికీ గృహాలు పథకం కింద భీమవరం పట్టణంలో 8,352 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 1,984 గృహాలను అందజేయడం జరిగిందని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి మరో 920 గృహాలను సిద్ధం చేసి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 5,376 గృహాలు మంజూరు కాగా 4,256 గృహాలను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని, మిగిలిన 1,120 గృహాల పనులను పూర్తిచేసి ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అన్నారు. అలాగే పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో 6,144 ఇళ్లను మంజూరు చేయగా ఇప్పటివరకు 2,592 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, మిగిలిన 3,552 ఇళ్లలో 960 గృహాలకు సంబంధించి చిన్న చిన్న పనులను పూర్తిచేసి రానున్న రెండు వారాల్లో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే తణుకు మున్సిపాలిటీ పరిధిలో 912 గృహాలను మంజూరు చేయగా, ఒక్క గృహం కూడా పూర్తి కాలేదని, 144 గృహాలకు స్లాబులు పూర్తి చేయడం జరిగిందని, 768 గృహాలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు దశలో ఉన్నాయని తెలిపారు. రూ.1,469.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 21,424 గృహ నిర్మాణాలకు రూ.1,239.92 కోట్లను ఇప్పటివరకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.

అలాగే మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు రూ.153.32 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా మొత్తం 8,992 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, దశలవారీగా నిర్మాణాలను పూర్తిచేసి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భీమవరం గునుపూడి శ్మశాన వాటిక పనులపై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్ నందు డ్రైన్ కు ఇరుపక్కల ఉన్న ఖాళీ స్థలాలను సుందరీకరణ, పాత్ వే, సిట్టింగ్ బెంచెస్ ఏర్పాట్లకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అంబేద్కర్ సర్కిల్ ఆర్ యు బి పక్కన ఉన్న కాళీ స్థలాన్ని గేమ్ జోన్ గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు పురోగతిపై ఆరా తీశారు. తణుకు మినహా మిగతా మున్సిపాలిటీలలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ఈఈ టి.వి నారాయణరావు, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఈఈ వై.వెంకటరమణ, తణుకు డిఈ ఈశ్వర్ రెడ్డి, పాలకొల్లు ఎఇ సాయి శివరాం, ఆకివీడు ఏఇ, నరసాపురం డిఈ జి వరప్రసాద్ పాల్గొనగా, వర్చువల్ గా భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, ఆకివీడు, పాలకొల్లు, నరసాపురం మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో వాతావరణ గాలినాణ్యత పర్యవేక్షణ కేంద్రం ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టు సముదాయంలో నిరంతర వాతావరణ గాలినాణ్యత పర్యవేక్షణ కేంద్రాన్ని మంగళవారం జిల్లా జడ్జ్ ఎస్.శ్రీదేవితో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నిరంతర వాతావరణ గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రం వాయు కాలుష్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కాలుష్య నివారణకు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా జడ్జ్ ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా నగరంలో వాయు కాలుష్య స్థాయిలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించడం సాధ్యమవుతుందని,తద్వారా పర్యావరణ నిర్వహణకు,ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శాస్త్రీయ ఆధారాలతో నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. అనంతరం నిరంతర వాతావరణ గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రం పనితీరుపై ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,ప్రధాన కార్యాలయం,విజయవాడకు చెందిన జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ జగదీష్,పర్యావరణ ఇంజినీర్ రామచంద్రమూర్తి, సాంకేతిక ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, విజయవాడ పర్యావరణ ఇంజినీర్ శ్రీరామచంద్రమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం,ఏలూరు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి,వాటిని పరిశీలించారు. సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.. ఈసందర్భంగా పలువురు నాయకులు, అధికారులు,ప్రజలు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను, ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**- ఎమ్మెల్యే బాలరాజుకి వినతి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు అంగన్వాడి వర్కర్స్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. డిసెంబర్ నాటికి కొంతమంది రిటైర్మెంట్ అయ్యారని, కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారని వారికి ఎటువంటి బెనిఫిట్ అందలేదని పేర్కొన్నారు. అంగన్వాడీలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ అందజేయాలి, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు రిలాక్సేషన్ ఇచ్చి గ్రాడ్యుటీ అమలకై మెయిన్ సెంట్రల్‌గా మార్చాలి,గ్రాడ్యుటీఅమలకుగైడ్లైన్స్ రూపొం దించి వేతనంతో కూడినమెడికల్‌లీవులు ఇవ్వాలి, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అందజేయాలని తదితర డిమాండ్లతో ఎమ్మెల్యే బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంపై స్పందించిన ఎమ్మెల్యే తాను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి బుట్టాయిగూడెం ప్రాజెక్టు లీడర్ కే పుష్ప రామలక్ష్మి తెల్లం ఎస్తేరు జయలక్ష్మి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ విజేతగా స్వర్ణాంధ్ర విద్యార్థిని



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న ఏ. జాహ్నవి ప్రియ ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్లో కావలిలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ లో పాల్గొని ప్రథమ స్థానం సాధించి. ఈనెల 7,8 తేదీలలోశ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజ్ తిరుపతిలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయస్థానం సాధించింది. ఈమె విజయాన్ని స్వర్ణాంధ్ర కళాశాల మేనేజ్మెంట్‌సభ్యులు మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏగోపీచంద్, సి.ఎస్.సి. విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం





**– ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పోలవరం నియోజకవర్గ స్థాయి ఏపీడబ్ల్యూజేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్,స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి,ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు జబీర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, పాలకులు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో జర్నలిస్టుల సూచనలు, సలహాలు స్వాగతిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జీలుగుమిల్లి మండలంలో ఉన్న పాత్రికేయలకు పోస్టల్ ప్రమాద బీమాను చేయించారు.

మోటర్ సైకిల్ పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ను తప్పక ధరించాలని భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,బాసిన రాజబాబు,గుడపాటి అరుణ్ కుమార్,బండారు అనిల్,చిర్రి శ్రీనివాస్, కోలా మధు, సర్పంచ్ వనమా రాంబాబు,రాయి సుబ్బారావు,జర్నలిస్టులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు



**– 'ఎప్పుడైనా ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్ అంతటా 'వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు ఎప్పుడైనా ఎక్కడైనా, ఆంధ్రప్రదేశ్ అంతటా "వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ క్యాబ్ బుకింగు తరహాలో డ్రోన్ సేవలు మరో వినూత్న పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. క్యాబ్ బుకింగ్ విధానంలోనే డ్రోన్ సేవలను కూడా సులభంగా బుక్కు చేసుకునే అవకాశం కల్పించడం ద్వారా వ్యవసాయం, వైద్యం, విపత్తు నిర్వహణ, భద్రత, సర్వేలు తదితర రంగాల్లో విస్తృతంగా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. డ్రోన్ సేవలు అవసరమైనప్పుడు, అవసరమైన ప్రాంతానికి వెంటనే అందుబాటులోకి వచ్చేలా రూపొందించబడిన ఈ వ్యవస్థ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.రైతులు,ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐపియస్ జయాశర్మ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు,జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా,డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొల్లేరుపై త్వరలోనే సుప్రీం కోర్టుకు నివేదిక



**– కేంద్ర మంత్రి,సిఇసి సభ్యులతో ఎంపీ పుట్టా మహేష్ భేటీ**

**ఢిల్లీ / ఏలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు ఆక్వా రైతుల కష్టాలకు ముగింపు పలికే రోజు త్వరలోనే వస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం ఢిల్లీ లో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను,కేంద్ర సాధికార కమిటీ సభ్యుడు సీపీ గోయల్ ను కలిసిన ఎంపీ కొల్లేరు సమస్యపై చర్చించారు.చర్చల సారాంశాన్ని వీడియో ద్వారా మీడియాకు విడుదల చేశారు. లక్షలాది ఆక్వా రైతుల, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన కొల్లేరు సమస్యపై దృష్టి పెట్టాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రికి ఇచ్చిన లేఖలో కోరినట్లు ఎంపీ తెలిపారు. ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులుఎన్.వి. రామరాజు ఇచ్చిన వినతి పత్రాన్ని కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖకు జత చేశారు. కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల నిర్ణయంలో సుదీర్ఘ జాప్యం జరుగుతుండటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో సుప్రీంకోర్టు ఆదేశాలు, అనంతరం కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని కేంద్ర సాధికార కమిటీ సందర్శించిన అంశాలను ఎంపీ ప్రస్తావించారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిని మించి సిఇసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనపు సమాచారం కోరడం వల్ల మరిన్ని సంక్లిష్టతలు ఏర్పడటమే కాకుండా, కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల హేతు బద్ధీకరణపై జాతీయ వన్యప్రాణి మండలి ఇచ్చిన సూచనల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఎంపీ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా సమస్య పరిష్కరించని కారణంగా స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవీయ దృష్టితో జోక్యం చేసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా స్వర్ణాంధ్ర డైరెక్టర్ శ్రీహరి పుట్టినరోజు వేడుక



**నరసాపురంరూరల్,మేజర్న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలల డైరెక్టర్ అడ్డాల శ్రీహరి పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. మంగళవారం కళాశాలలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది,పాలకవర్గ సభ్యులు, పాత్రికేయులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి ఆయన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పగుచ్చాలు, సాలువాలతో ముంచెత్తారు.

## ఛాంబర్స్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పాలకొల్లు,మేజర్న్యూస్ :** స్థానిక బిఆర్ఆర్,జికేఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం పాలకొల్లు బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో కృత్రిమంగా దొరకనిది ఆపద కాలంలో ప్రాణాన్ని రక్షించేందుకు కీలక భూమిక పోషించేది ప్రాణాన్ని నిలిపేది రక్తమేనని అందరూ రక్తదానాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అయితే సమాజం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.ఈ రక్తదాన శిబిర కార్యక్రమం లైన్ సత్యనారాయణ పరిశీలనలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు రక్తదానం చేశారు,ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కె.వి సీతారామరాజు, ట్రెజరర్ ఆర్ ప్రవీణ్ భాను అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి,నందుల సీతారామరావు, లైన్ జయప్రకాష్ నారాయణ ,పాలకొల్లు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ అధికారులు రాంబాబు,రాధా మాధవి,ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్ఉషశ్రీ,అంజలీ,ఎన్.రవికుమార్, జానకి రామయ్య,వర్మ, విజయ్ కుమార్, పవన్ కుమార్,నారాయణ,అంజలి, శైలజ నరసింహంబ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీలో 125 రోజులు పెంచామని చెప్పడం కాదు దానికి తగ్గ నిధులను మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి జక్కంశెట్టి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కౌవురు పెద్దిరాజు రైతు సంఘం జిల్లా నాయకులు గుత్తుల రామచంద్రుడు డిమాండ్ చేసారు.ఫిబ్రవరి 12 వ తేదీన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం. సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆటో ప్రచార యాత్ర లక్ష్మణే శ్వరం లో ప్రారంభించి పెదలంక దర్బరేవు మర్రితిప్ప వేములదీవి తూర్పు తాళ్ళ ప్రాంతంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆటో బైక్ లపై ప్రచార యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విబి జి రామ్ జి 2025 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎడ్ల చిట్టిబాబు. జల్లి రామ్మోహన్రావు. గుబ్బల నాగేశ్వరరావు. కడలి నాగరాజు. కుక్కల శ్రీరామ మూర్తి.వేంద్ర రామకృష్ణ ఎస్ పురుషోత్తం. దొంగ భాస్కరరావు. తదితరులు పాల్గొన్నారు.

# తాడువాయిలో శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట చర్యలు : ఏఎస్పి సుస్మిత




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని తాడువాయిలో ఈనెల 15 నుండి 19 వరకు జరగనున్న మహాశివరాత్రి మహోత్సవంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఏ ఎస్ పి సుస్మిత ఆర్ తెలిపారు.స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి వీరేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు వస్తుంటారని, ఆలయం వద్ద ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయవలసిందిగా దేవస్థానం ఉత్సవ కమిటీ అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా టిక్కెట్లు, ప్రసాదాలు విక్రయానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కూడా తెలిపామన్నారు.ఆలయ సమీపానగల జలాశయంలోకి ఎవరు స్నానాలకు వెళ్లకుండా తగు భద్రత చర్యలు చేపట్టమని వివరించారు. భక్తులు జల్లు స్థాన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఆలయ సమీపంలో గల చెరువులో కి కూడా భక్తులు ఎవరు వెళ్లకుండా బారికేడ్లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చిన వాహనాలను ప్రధానంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. తాడువాయి మెయిన్ రోడ్డు నుండి ఆలయానికి వచ్చే వాహనం రాకపోకలకు ఒక మార్గం గుండా లోపలికి,మరొక మార్గం గుండా బయటకు వెళ్ళటానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా పోలీసులు మఫ్టీలో పర్యవేక్షిస్తున్నారు. ఆలయం లోపల నుండి బయట వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖకు, ఉత్సవ కమిటీకి, పోలీసు అధికారులకు సహకరించి, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవాలని ఏఎస్ పి సుస్మిత తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ముగ్గురికి జరిమానా



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురిని జంగారెడ్డిగూడెం కోర్టు భారీ జరిమానా విధించింది. మండలంలోని లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గరు నిందితులను మంగళవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో స్పెషల్ జుడేషియల్ మెజిస్ట్రేట్ నక్క వెంకటేశ్వర్లు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ముగ్గురికి రూ.30వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని ఎస్. ఐ జబీర్ తెలిపారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారికి మల్లన్న పాగ ఊరేగింపు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రాలలో ఒకటైన పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శివరాత్రి మహోత్సవ సందర్భంగా స్వామివారికి మల్లన్నపాగ ఊరేగింపు, 1979 వ సంవత్సరం నుండి 18 అంగుళాల వెడల్పు 360 మూరలు గల పాగా శ్రీ స్వామివారికి పార్వతీ అమ్మవారి కి నందీశ్వర నకు పుట్టింటివారైనా దగ్గులూరు గ్రామానికి చెందిన వరద స్వామలింగం కుమారుడు సోమేశ్వర రావు ఎంతో నిష్టతో వేకువజామున శుచిగా స్నానమాచరించి కార్తీక మాసం మొదలుకొని తయారు చేస్తారు, శివరాత్రి పర్వదినాన రాత్రి 12 గంటల లింగోద్భావ కాలమందు ఈ పాగాను ఆలయ శిఖరం నుండి గర్భగుడి వరకు స్వామివారి పాగాను కట్టడం ఆనవాయితీ భక్తులు శివరాత్రి రోజు పాగాను భక్తిశ్రద్ధలతో సందర్శించి ప్రత్యేక పూజలు చేసి ఈ పాగాను కట్టడం కన్నుల పండుగ జరుగుతుంది,

## విద్యార్థులకు కె9 ద్వారా సైకిళ్లు బహూకరణ



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** కె9 కష్టం వస్తే కాపు కాదా ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని టెక్కిన వారి గూడెంలో ఇరువురు విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. గ్రామానికి చెందిన గాది దుర్గారావు అకాల మరణం చెందడంతో వారి ఇద్దరి కుమార్తెలకు గ్రామం నుండి లక్కవరం హై స్కూల్ వెళ్ళటానికి 2 సైకిళ్లను వినాయక మాధవరావు,చిట్ల శ్రీనివాసరావు వితరణతో అందించినట్లు కె 9 అధ్యక్షులు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగాదాకారపుకృష్ణ మాట్లాడుతూ శ్రీనివాసరావు నాయకత్వంలో సెక్రెటరీ శిలం కృష్ణంరాజు ఆధ్వర్యంలో కె9 సంస్థ మెట్ట ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలుచేస్తూ అవకాశం ఉన్నంతవరకు కాపుకుల నాయకులకు ఆదర్శంగా నిలుస్తు న్నారు.దాతలకుధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రావూరి కృష్ణ,కె9డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ శివ శంకరరావు,మోహన్,మణికేసత్యనారాయణ, శ్రీనివాస రావు,గణితఆనందప్రసాద్,వంకాయలపండు పాల్గొన్నారు.

# కొత్తపాడు సొసైటీలో రైతులకు పావలా వడ్డి రుణాలు పంపిణీ



### - సొసైటీ అధ్యక్షులు కారెం బాబురావు వెల్లడి

**ఇరగవరం మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపాడు సొసైటీ నందు 590 మంది సభ్యులకు సుమారు 8 లక్షలు 50 వేలు రూపాయలు రైతులకుపావలా వడ్డి రుణాలు అందజేసినట్లు కొత్తపాడు సొసైటీ అధ్యక్షులు కారెం బాబురావు చెప్పారు.శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ చొరవతో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అమ్మిన ధాన్యానికి రెండు, మూడు నెలలకు డబ్బులు ఇచ్చేవారు, కాని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 48 గంటలలోనే రైతు అకౌంట్ లో డబ్బులు జమ చేయడం కూటమి ఘనతేనన్నారు, నీటి ఏద్దాడి రాకుండా నీటి సంఘల ద్వారా కల్వల్లో పూడికలు తీయించి మురుగు కాల్వలు తవ్వించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నమన్నారు.

రైతులు తీసుకున్న రుణాలు చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బొక్క కృష్ణ, ఇరగవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంతు శీను,కాకిలేరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి గిరి,సతీష్, దండు గణపతి రాజు, దండు సూర్య నారాయణరాజు,బొక్క రామకృష్ణ,సిరి శెట్టి శ్రీను,నేకూరి ప్రసాద్ బుడితి లాజర్,సొసైటీ సిబ్బంది, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్యలక్ష్మి కి బెస్ట్ నంది అవార్డు



గుడివాడ / నర్సాపురం, మేజర్ న్యూస్ : రితిక ఫౌండేషన్ , ద్వారక తిరుమల వారి ఆధ్వర్యంలో గుడివాడ,ఏపి ఎన్.జి కళ్యాణ మండపంలో ఇటివల జరిగిన బెస్ట్ నంది అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ వైద్యులు డా. సి.ఎల్ వెంకట్రావు,డా.మనోజ్ చే అవార్డును డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అందుకున్నారు. ఇటీవల గుడివాడలో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డా.రాజ్యలక్ష్మి సమాజానికి సేవచేయడమే తన బాధ్యతగా భావించి ఎన్నెన్నో సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,వారి సేవలకు గాను బెస్ట్ నంది అవార్డుతో సత్కరించడం ఎంతైనా సముచితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాజ్యలక్ష్మి మరెన్నో సేవాకార్యక్రమాలతో ఆపన్నులకు అండగా నిలబడాలని వారు ఆ కాంక్షించారు.ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని తన సేవాకార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రితిక షౌండేషన్ ఛైర్మన్ నిత్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో శ్రీ స్వామిని దర్శించుకున్న టుబాకో బోర్డ్ ఇడి విశ్వశ్రీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకి 108 బంగారు పుష్పాలతో స్వర్ణ పుష్ప అర్చన పూజా కార్యక్రమం జరగబోతుంది.

ఈ పూజా కార్యక్రమంలో టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీకి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీస్వామివారి శేషవస్త్రాలు శ్రీస్వామివారి ప్రసాదాలు, ఫోటోలతో వేద ఆశీస్సులతో సన్మానించారని ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ తెలియజేశారు.

## లయన్ వెంకటరాజు సహాయంతో అన్నదాన కార్యక్రమం



**ఉండి,మేజర్ న్యూస్:** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అందుచేత ఆహార పదార్థాలను ఏ ఒక్కరు కూడా వృధా చేయ కూడదని ఉండి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. ఉండి అన్న క్యాంటీన్ ఆవరణలో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది దాత లయన్ పూసపాటి వెంకట రామరాజు ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు క్లబ్ అడ్మిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ దేశావ్యాప్తంగా ప్రత్యేకంగా హంగర్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని తెలిపారు. డిసి మెంబర్ కన్నెగంటి రూత్ కళ,కాగిత మహంకాళి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు కృషితో అన్నా క్యాటిన్ ఏర్పాటు వల్ల నిత్యం వందలాది మంది పేదలకు ఒక పూట దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దాత వెంకట్రామరాజు మాట్లాడుతూ మరింత మంది దాతలు ముందుకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పాలతీర్థపు నరసింగ్ రావు,గొట్టుముక్కల రాము,సత్తి బ్రహ్మారెడ్డి, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి పెన్మెత్స రంగప్రసాదరాజు కరిమెరక శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈరోజు దాదాపు 320 మంది పేదలకు భోజన పదార్థాలు అందించడం జరిగింది.

# అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





### – ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌స్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పుట్టినరోజును పురస్కరించుకొని అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక 7వ డివిజన్, బాలగంగాధర్ తిలక్ ఓరియంటల్ మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థుల మధ్యలో కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులు 5 గురికి 5వేలు చప్పున 25వేల రూపాయలు శాసనసభ్యులు బడేటి చంటి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని కొనియాడారు.అనంతరం అమ్మనాన్న ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ మారం అను, 7వ డివిజన్ ఇంచార్జ్ రాజా మురళీకృష్ణ,ట్రస్ట్ సభ్యులు మారం జైసూర్య, విజయ్ వర్మ, లాయర్ సురేష్, గొన్నాబత్తుల నాగేశ్వరరావు,బండ్రెడ్డి వాసు, మాస్టారు శ్రీను,తోట శ్రీనివాస్, మెరుగు నాగార్జున, సత్యనారాయణ, జానా వాసు, అందే మహేష్ ,ఆర్కే రామకృష్ణ, గోకా నెహ్రూ ,షేక్ కరీముల్లా తదితరులు ఎమ్మెల్యే బడేటి చంటి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు..

## ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### – రూ.27 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంక్ ప్రారంభం



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ కోడిపందాల దిబ్బ వద్ద సుమారు రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించిన 60వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వాటర్ ట్యాంకును ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈ ట్యాంకులు ఉపయోగపడతాయని, అభివృద్ధి పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఇదే సందర్భంలో ఆయన గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొందరు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క శ్యామల సోని,పెనుగొండ పి.ఎ.సి.ఎస్ త్రిమెన్ కమిటీ చైర్మన్ నక్క వేదవేశ శాస్త్రి, మండల తహశీల్దార్ జి. అనిత కుమారి, పంచాయతీ కార్యదర్శి జి. భార్గవ్ నాయుడు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు ,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అతివేగం వద్దు - ప్రాణం ముద్దు



**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ టౌన్ ఎస్ఐ వెంకట కుమార్,పోలీస్ సిబ్బందితో కలిసి నెంబర్ లేని వాహనాలు పై స్పెషల్ డ్రైవ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో నెంబర్ లేని ద్విచక్ర వాహనాలు నడుపు తున్న వాహనదారులపై జరిమానాలు విధించ కుండా, వారికి తక్షణమే నెంబర్ ప్లాట్ వాహనాలకు అమర్చిలా చేసిన ఎస్ఐ వెంకట కుమార్ శిక్షల కన్నా భద్రతే ముఖ్యమని తెలియజేస్తూ, ప్రతి వాహనదారు తప్పనిసరిగా రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్‌లు మోటార్ సైకిళ్లు నడిపితే, వారితో పాటు వారి తల్లి దండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట కుమార్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా యువతే ద్విచక్ర వాహనాలు నడిపే వారు ప్రాణాలు కోల్పోతున్నారని, వేగానికి లోనవకుండా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# 36 మంది విద్యార్థులకు ఎంఎంకేన్ స్కూల్‌లో తాత్కాలిక ఏర్పాట్లు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లో వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువులో వెనుకబడిన వారిని గుర్తించి రెసిడెన్షియల్ పద్ధతిలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో తీర్చిదిద్దాలనే పూనుకున్నారు, అయితే మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నందు ఈ విద్యార్థులను చేర్చుకునేందుకు నిరాకరించడంలో ఏం చేయాలో తెలియక పాలకొల్లు పట్టణ మున్సిపల్ పరిధిలో గల ఎంఎంకే హై స్కూల్ కు తరలించారు, సరైన సౌకర్యాలు లేకపోవడంతో కొందరు వెనుతిరి, విద్యాశాఖ 50 మంది విద్యార్థులను మెరుగైన విద్య అందించాలని సంకల్పించగా 150 మంది విద్యార్థులు ఆకర్షితులై ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకు వచ్చారు, వారికి నిరాశ ఎదురయింది, ఎంఎంకెను ఎంహెచ్ హై స్కూల్ నందు మరుగుదొడ్లు సౌకర్యాలు లేకపోవడంతో విపరీతంగా దోమలతో ఉండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను వెనుకకు తీసుకువెళ్లారు, భీమవరం డిప్యూటీ విద్య శాఖ అధికారి మురళి సత్యనారాయణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు అనుమతిస్తారేమో అని ఈ విధానంకు పూనుకున్నామని అయితే వారు నిరాకరించడంతో ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకునేందుకు వీలు లేక ఎం ఎం కేన్ స్కూల్ నందు ప్రస్తుతానికి ఉంచే విధంగా 36 మందికి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు, వెనుకబడిన విద్యార్థులకు సాయంత్రం 5.30 నిమిషాల నుండి రాత్రి10 గంటలకు వరకు ఉదయం ఐదు గంటల నుండి 7 వరకు ప్రత్యేకమైన ఉపాధ్యాయులను నియమించి వీరికి మెరుగైన విద్య అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు,

## ఖాతాదారులకు మెరుగైన సేవలు

### – ఐఓబి సీనియర్ రీజనల్ మేనేజర్ రవికుమార్ గుప్తా



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ బ్యాంకు పని చేస్తుందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజినల్ మేనేజర్ రవికుమార్ గుప్తా అన్నారు. ఐఓబి 90వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోనూతనం గా ఏర్పాటు చేసిన ఐఓబి బ్రాంచ్ ను మంగళవారం రవికుమార్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు తమ బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నర్సాపురం బ్రాంచ్ మేనేజర్ మూఢవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ తమ బ్యాంకు శాఖలో ఖాతాదారులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని అన్నారు. రుణాలపై ఎటువంటి ప్రాసెసింగ్, జీఎస్టీ చార్జీలు వసూలు చేయడం లేదని అన్నారు. ఖాతాదారులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు తమ బ్రాంచ్‌లో ఉన్నాయని అన్నారు. జీరో అకౌంట్స్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమీప బ్రాంచ్ ల మేనేజర్లు వెంకట్రావు, గౌరవ్ త్రిపాటి, రవీంద్ర,సతీష్, శివ బాబు,సాయి రమేష్,సెక్యూరిటీ అధికారి మోహన్, నర్సాపురం పాలకొల్లుకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రామానుజపురం,వేదాంతపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పంటకు,తన సొంత భూమి ఏ ప్రదేశంలో ఉంటే ఆ ప్రదేశంలో ఉన్న రైతు సేవ కేంద్రానికి వెళ్లి రైతు విశిష్ట సంఖ్య ను నమోదు చేసుకోవాలని అలా రైతువిశిష్ట సంఖ్య నమోదు చేసుకొని రైతులకు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందవని కొయ్యలగూడెం అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి కె.వి.ఎన్ పోసరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజాపురం,వేదాంతపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలను అందజేశారు.ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యాప్తంగా 8,700 మంది రైతులు ఈ విశిష్ట సంఖ్య నమోదును చేయించారని తెలియజేశారు. నేటికీ నమోదు చేయించని రైతులకు పిఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ వంటి భీమాలకు అనర్హులుగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. మండలా ఉద్యాన అధికారి ధీరజ్ లక్ష్మణ్, వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ ఉద్యవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఆటో కార్మికులు



ఏలూరు,మేజర్ స్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఆ సమ్మెలో ఏలూరులోని ఆటో కార్మికులు కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏలూరు కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ కార్మికులంతా 12వ తేదీ సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఏ.పీ ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో 12వతేదీ దేశవ్యాప్తసమ్మె జయప్రదానికి పూనుకుంటా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నుద్దేశించి ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు బి. సోమయ్య మాట్లాడుతూ ఆటో, రవాణా రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం కోసం ఆటో కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపారు. పెట్రోలు మీద విధిస్తున్న సెస్సు ఎవరికి ఖర్చు పెడుతున్నారో తెలపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్ టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకటరావు,స్టాండ్ అధ్యక్షులు గొల్లపల్లి హనుమంతరావు, కార్యదర్శి శివ, దుర్గారావు, వెలివెల వెంకన్న ,బుడుగు వెంకన్న, శివ, అప్పారావు పాల్గొన్నారు.

# 12న ఎమ్మెల్యే బడేటి జన్మదినం సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్



– మీడియా కో– ఆర్డినేటర్ చల్లా ప్రసాద్,నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** సేవేసంస్కారవంతమైన ప్రజాహిత సంకల్పంగా నెంచి జనాభిమానపాత్రునిగా, సమాజహితోభిలాషిగా పేరుగాంచిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి నిరంతరం ఆ దిశగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూఅటు ప్రజలకు, ఇటు నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తివంతంగా నిలుస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కో–ఆర్డినేటర్ చల్లా వెంకటసత్యవర ప్రసాదరావు,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం పేర్కొన్నారు.ఎమ్మెల్యే బడేటి చంటి జన్మదినోత్సవం సందర్భంగా ఈనెల 12వ తేదీ గురువారం పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ్రం ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్థానిక పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. ఎక్కడా ఆడంబరాల జోలికి పోకుండా తాను అనుకుంటోన్న సేవా కార్యక్రమాలను ఆచరణలో పెట్టేస్తూ,పిన్నల దగ్గర్నుండీ పెద్దల వరకూ అందరికీ ఉపయుక్తమైన సేవలను అందించడంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముందుంటున్నారని పేర్కొన్నారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఆయన రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని, గడిచిన19నెలలకాలంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, పుస్తకాలు,పెన్నులు, వీధి వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు,క్యాన్సర్ పేషంట్లకు ఆర్థిక సాయం, అవసరార్థులకు చెప్పలేనంత ఆర్థిక గుప్తదానాలు చేసినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అనంతరం మరో వినూత్న, ఉపయుక్తమైన సేవలకు ఎమ్మెల్యే బడేటి చంటి నాంది పలికారన్నారు.ఈ మెగా వైద్యశిబిరంలో కంటివైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను ఎమ్మెల్యే సొంత నిధులతో చేయించడంతో పాటూ కళ్ళజోళ్ళు అవసరమైన వారికి వాటిని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే సాధారణ వైద్యసేవలకు సంబంధించి జనరల్ ఫిజీషియన్ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి మందులను కూడా ఉచితంగా అందిస్తామన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. చల్లా ప్రసాద్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని ఎమ్మెల్యే బడేటి చంటి సంకల్పించారని చెప్పారు. అలాగే ప్రతి బుధవారం జనరల్ ఫిజీషియన్ల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి అవసరార్థులకు వైద్యసేవలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే పవర్ పేట జాతర ముగింపు సందర్భంగా ఈ నెల 12వ తేదీన మహాఅన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని, దీనిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వైద్య శిబిరానికి హాజరయ్యే ప్రతిఒక్కరూపాల్గొనాలనిఆయన కోరారు. సమావేశంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్,నాయకులు బెల్లపుకొండ కిషోర్,రెడ్డి నాగరాజు,గూడవల్లి వాసు, మంచెం మై బాబు,అమరావతి అశోక్, లంక రాజబాబు, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు, రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి




ఇ– 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కైకలూరు,మేజర్ న్యూస్ :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌వి డి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈనెల 12 జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార యాత్ర మంగళవారం కైకలూరు మండలం లో నిర్వహించారు. కైకలూరు ,పరిసర గ్రామాలలో సిఐటియు ప్రచార యాత్ర సాగింది. కార్మిక హక్కులను కాపాడండి, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడాలి అంటూ నినాదాలు చేశారు.కైకలూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన యాత్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎన్ వి డి ప్రసాద్, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని విమర్శించారు. పని గంటలు పెంపు, సంఘం పెట్టుకోవాలంటే అనేక నిబంధనలు, కార్మిక సంక్షేమ బోర్డులు రద్దు, కనీస వేతనాలు అమలు లేకపోవడం వంటి అనేక ప్రమాదకర, కార్మిక వ్యతిరేక అంశాలు లేబర్ కోడ్స్‌లో ఉన్నాయని చెప్పారు. లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యర్రా రాంబాబు, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సుజాత, సిఐటియు మండల కార్యదర్శి కె.లాజరు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు గొలుసు దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్




– చోరీ సొత్తు స్వాధీనం : ఏఎస్‌పి సుస్మిత

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం సర్కిల్ తడికలపూడి పిఎస్ పరిధిలోని కామవరపుకోట బీసీ కాలనీలో రేకుల షెడ్డులో ఒంటరిగా నివాసం ఉంటున్న కలకోటి వెంకట సత్యవతి 70 సంవత్సరాల వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కొని,ఆమెను ఇనుప రాడ్డుతో కొట్టి గాయపరిచిన ఘటనలో నిందితుడు అడవికొట్టు వెంకటేశ్వర రావును అరెస్టు చేశామని ఏఎస్పి సుస్మితఆర్ తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు సత్యవతి ఇంటిలో భోజనం చేస్తుండగా తలుపుతట్టగా ఎవరో వచ్చారని తలుపు తీయడంతో నిందితుడు వెంకటేశ్వరరావు ఆమెను గాయపరిచి మెడలోని సుమారు 2 కాసుల బంగారం గొలుసు దొంగలించినట్లు తెలిపారు.జిల్లా ఎస్.పి కె.ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ఏఎస్పి సుస్మిత ఆర్,సిఐ ఎంవి సుభాష్,తడికలపూడి సబ్ డివిజన్ ఎస్.ఐ కవిటి చెన్నారావు నిందితుడు వెంకటేశ్వరరావు (అంజి) ని కామవరపుకోటలోని ఊరి చివర గల డైరీ వద్ద అరెస్టు చేశామని తెలిపారు. ఈనెల 7న జరిగిన ఈ దొంగతనం కేసులో ముద్దాయి వద్ద నుండి రూ. 1,40లక్షల విలువ గల బంగారు గొలుసు, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్,ఇనుప రాడ్డు,బట్టలను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.దర్యాప్తులో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని ఎస్పి కిషోర్,ఏఎస్పి సునీత ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసు విషయంలో సిఐ ఎంవి సుభాష్, తడికలపూడి ఎస్.ఐ చెన్నారావు, ఏఎస్ఐ నందూరి సంపత్ కుమార్,పిసిలు షాన్,రమేష్, సుధీర్ పాల్గొన్నారు.

## రైతులు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు కార్డు పొందాలి : ఏఓ జ్యోషిలా



**నరసాపురం మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగాన్నిపూర్తిగా ఆధునికీకరణ (డిజిటలైజేషన్) చేయుటకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపుసంఖ్య(యూనిక్ఐడీ) రైతులు పొందాలని మండల వ్యవసాయాధికారి అడబాల జ్యోషిలా తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆధార్ కార్డ్ తరహాలోనే రైతులకు గుర్తింపు నెంబర్ వస్తుందని ఆమె తెలిపారు. కనుక ప్రతి రైతూ (సొంత భూమి గల రైతులు మాత్రమే) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పలు పథకాలు, రాయితీలు పొందాలంటే 11 అంకెల విశిష్ట సంఖ్య(ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి రాయితీ, ఎరువుల రాయితీ, పంటల బీమా, కనీస మద్దతు ధర, పంట రుణాలు,పలురకాల వ్యవసాయఅనుబంధసేవలు పొందాలంటే తప్పనిసరిగా ఈ ఫార్మర్ ఐడీ పొందాలని ఆమె కోరారు. సొంత భూమి కలిగిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు లేదా 1బి జిరాక్సు, ఆధార్ జిరాక్సు, ఆధార్ నంబర్కు లింక్ అయిన ఫోన్ తీసుకుని రైతుసేవా కేంద్రం వద్దకు వెళ్లాలన్నారు.

## తపస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక తపస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు యూనిఫైడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ పోటీల్లో యూనిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ (యుఐ ఈవో)లో ఏడుగురు విద్యార్థులు యూఐజికేఓ యూనిఫైడ్ ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్‌లో ఏడుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించటంతో పాటు జాతీయ స్థాయిలో వెయ్యిలోపు ర్యాంకు పొందటం విశేషం.ఈ సందర్భంగా మంగళవారం స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దాకారపు కృష్ణ విజేతలైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మెట్రో నగర విద్యార్థులతో సమానంగా పోటీపడుతూ జాతీయస్థాయిలో ప్రతిభంబించటం గర్వకారణం అన్నారు.ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో సమర్థవంతమైన మార్గదర్శకానికి ఇది నిదర్శనం అన్నారు. పాఠశాల డైరెక్టర్ బుద్ధాల సురేష్ మాట్లాడుతూ ఈ విజయానికి కారుకులైన ప్రిన్సిపల్ సత్య నారాయణ, ఉపాధ్యక్షుల బృందాన్ని అభినందించారు.

## జనసేనలో చేరిన రజక జన సంఘ రాంబాబు



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ సిద్ధాంతాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నామని కొయ్యలగూడెం పట్టణ రజక సంఘ అధ్యక్షులు జన్నిపల్లి రాంబాబు అన్నారు.ఈ సందర్భంగా సరిపల్లె గ్రామ పంచాయతీలో జరిగినటువంటి మండల స్థాయి సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట రవిఆధ్వర్యంలో ఎమ్మెల్యేపార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి పార్టీ సిద్ధాంతాలు నచ్చి కార్యకర్తలపై ఆయనకు ఉన్నటువంటి అభిమానంతోఎంతోమందికార్యకర్తలను సంపాదించు కున్నారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం జనసేన నాయకులు చెప్పుల మధు , మెడిన కన్నయ్య నక్క బాబి, చవ్వా రాము, పడిందల సాయి కిరణ్,గొలిశెట్టి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు,